జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 16 | మే | 2025 ◆ పేజీలు : 4

## తెలంగాణ తెలుగుదేశం పార్టీకి ఈ గెలుపు స్ఫూర్తి


- వరుసగా రెండవసారి గెలవడంపై చంద్రబాబు హర్షం



**కొత్తగూడెం, మే 15, ప్రజాజ్యోతి :** ఐ టి సి పి ఎస్ పి డి భద్రాచలం యూనిట్ నందు టి ఎన్ టి యు సి వరుసగా రెండవసారి గెలవడంపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు

మిగతా 2 లో...

- ముఠామేస్త్రి అక్రమాలకు బెదిరింపులే సంపత్తి
- బెదిరింపుల బెంచ్ మార్క్ గా ప్రసిద్ధి
- సింగరేణిలో అనేక అక్రమాలకు కేంద్ర బిందువుగా ఈ ముఠామేస్త్రి
- ఉద్యోగం నుండి డిస్మిస్ అయ్యి, న్యాయవాదిగా బరితెగింపు..
- ఆర్టిఐ, లీగల్ నోటీస్ అంటూ బ్లాక్ మెయిలింగ్
- జత కలిసిన మరో 'యేర్ర'గుంపు
- ఆవేదనలో నమ్మిన అనుచరులు..



# బెదిరింపులే...

2 లో..

# అక్రమ "సంపత్తి"

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

బెదిరింపులే తన అక్రమ సంపాదనకు సాధన 'సంపత్తి" గా సమకూర్చుకుంటూ ఓ ఘనుడు వ్యవహరిస్తున్నాడు. సింగరేణిలో అనైతికంగా జరుగుతున్న అనేక పైరవీలకు కేంద్ర బిందువుగా చలామణి అవుతున్న ఈ ముఠామేస్త్రి తన ప్రయోజనాల కోసం అమాయకులను బలి చేస్తున్నాడు. గతంలో సింగరేణి ఉద్యోగిగా ఉంటూ.. పలు ఆరోపణలు ఎదుర్కొని , పక్క ఆధారాలతో ఏసిబి దాడిలో రెండుసార్లు పట్టుబడిన తన వక్రబుద్ధిని మాత్రం మార్చుకోలేదు. 2019లో సర్వీస్ నుండి డిస్మిస్ అయి.. ఓన్లీ బెదిరింపుల డీల్స్ మాత్రమే తన హ్యాబి గా మార్చుకున్న ఈ వక్ర'జీ'వుడు 'కే'టుగాడు 'సంపతు'డు.. తన పాము కుబుసం లాంటి స్వభావంతో అందరినీ బుసలు కొట్టి, భయపెట్టి వసూళ్లకు పాల్పడుతున్నాడు. తన వెంట నడిచిన అమాయకులను అత్యాశకు గురిచేసి కటకటాల వైపు మోక్షం కల్పిస్తున్నాడు. లంచాల నుండి లాయర్ లైసెన్స్ వరకు ఈ వక్ర'జీ'వుడు 'కే'టుగాడి విస్మయం చెందిన ప్రత్యేక కథనం.




## భూభారతి దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలి

- వారంలోగా రేషన్ కార్డుల పరిశీలన పూర్తి చేయాలి
- ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 15, ప్రజాజ్యోతి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద రైతులు, ప్రజల నుంచి ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపిన మీదట, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ జతేష్ వి. పాటిల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం పెండింగ్ భూభారతి దరఖాస్తులు, రేషన్ కార్డులు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ, పెండింగ్ ఎలక్షన్ దరఖాస్తులు పై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1679 భూభారతి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పెండింగ్ దరఖాస్తులు వివరాలను నివేదిక సమర్పించాలని ఏ స్థాయిలో

మిగతా 2 లో...

## గిరిజన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం అభినందనీయం

- భద్రాచలం ఐటిడిఎ పిఓ బి రాహుల్



**ములకలపల్లి, మే 16, ప్రజాజ్యోతి:** గిరిజనుల ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సాంప్రదాయాలు అంతరించిపోకుండా తరం తరాలుగా కాపాడుకుంటూ భూమి పూజలను పండుగ వాతావరణంలో నిర్వహించడం గర్వకారణమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం ములకలపల్లి మండలంలోని తిమ్మంపేట గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ గ్రామంలో గిరిజనులు జరుపుకుంటున్న భూమి పండుగలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజనులు ఆదివాసి సంప్రదాయాల

మిగతా 2 లో...

## లక్ష్మీనరసింహస్వామికి వైభవంగా చక్రస్నానం



**భద్రాచలం, మే 15(ప్రజాజ్యోతి ):** భద్రాచలంలోని శ్రీసీతారామ చంద్రస్వామి అనుబంధ ఆలయమైన శ్రీ యోగానంద ల క్ష్మీన ర సింహ స్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారికి అర్చకులు చక్రస్నానం వైభవంగా నిర్వహించారు. 10వ తేదీన బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేయగా 12న స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం రథోత్సవంతో పాటు బుధవారం స్వామివారి తెప్పోత్సవాన్నికన్నులవిందుగా నిర్వహించారు. అదేరోజు రాత్రి సాంప్రదాయబద్ధంగా దొంగలదోపు ఉత్సవాన్ని నిర్వహించగా చివరిరోజు గురువారం స్వామివారికి చక్రస్నానం నిర్వహించడంతో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ అధికారులు, సిబ్బంది పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ తెలుగుదేశం పార్టీకి ఈ గెలుపు స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి...)

హర్షం వ్యక్తం చేస్తూ అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, వారి టీం సభ్యులను అభినందించారు . ఈ గెలుపు తెలంగాణ తెలుగుదేశానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు జరిగిన సమావేశానికి ఇటీవల ఐ టి సి ఎన్నికల్లో గెలుపొందిన టి ఎన్ టి యు సి నాయకులను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, కనకమెడల హరిప్రసాద్ ఆధ్వర్యంలో 200 మంది టి ఎన్ టి యు సి కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి పాల్గొన్నారు. ఈ సమావేశంలో నారా చంద్రబాబు నాయుడు తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారానికి ఇన్ని సంవత్సరాలు దూరంగా ఉన్నప్పటికీ యూనియన్ ఎన్నికల్లో గెలుపొందడం పై సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా మంచి చేసి మళ్లీ గెలుపొందాలని కోరారు.ఈ సమావేశంలో టి ఎన్ టి యు సి అధ్యక్షులు కనకమేడల హరి ప్రసాద్ చంద్రబాబు నాయుడు ని తెలంగాణ తెలుగుదేశం పార్టీపై దృష్టి పెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. దీనికిగాను చంద్రబాబు నాయుడు తప్పకుండా భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ ఒక బలమైన పార్టీగా ఎదగడానికి తగిన చర్యలు చేపడతానని తెలియజేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో పినపాక మండల తెలుగుదేశం పార్టీ నాయకులు టిఎన్టియుసి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలి


(మొదటి పేజీ తరువాయి...)

ఎన్ని రోజులు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి అన్న వివరాలు తెలియ పరచాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ అధికారులు పారదర్శకంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు తలొగ్గకుండా భూభారతి దరఖాస్తుల విచారణలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు.

ప్రజా పాలన, మీ సేవ ద్వారా వచ్చిన రేషన్ కార్డు దరఖాస్తుల పరిశీలన వారంలోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ను ప్రామాణికంగా తీసుకుంటుందని, కాబట్టి పేదలకు అందించే సంక్షేమ పథకాల మంజూరులో రేషన్ కార్డు కీలకం అందువలన రేషన్ కార్డు కోసం చేసుకున్న దరఖాస్తు ల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి, కొత్త రేషన్ కార్డులు, అదనపు కుటుంబ సభ్యులను జత పరచటం, చనిపోయిన వారి పేర్లను తీసివేయడం వంటివి త్వరితగతన పూర్తి చేయాలన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎంత ఉంది సరిపడా బ్యాగులు అందుబాటులో ఉన్నాయా లేదా ధాన్యం రవాణా అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తరలించడానికి ఎన్ని లారీలు అవసరమవుతుందో అంచనా వేసుకుని దానికి తగినట్టుగా రవాణాకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వాహనాలలో దాన్యం లోడింగ్ చేయుటకు సరిపడా హమాలీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లను ఆదేశించారు. ఎక్కడైనా ధాన్యం రవాణా లో ఇబ్బంది కలిగితే పౌరసరఫరాల శాఖ అధికారులకు తెలియపరచి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కేవలం ధాన్యంలోని తేమను చూడటం మాత్రమే కాకుండా, రంగు మారిన ధాన్యం గుర్తించి ఆ ధాన్యాన్ని విడిగా లారీలలో కాకుండా ట్రాక్టర్ ద్వారా మిల్లర్లతో సమన్వయం చేసుకొని రవాణా చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అవకతవకలకు లేదా అలసత్వం ప్రదర్శించిన కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎన్నికల దరఖాస్తులు ఫారం 6, 7 ,8 లను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

- ముఠామేస్త్రి అక్రమాలకు బెదిరింపులే సంపత్తి
- బెదిరింపుల బెంచ్ మార్క్ గా ప్రసిద్ధి
- సింగరేణిలో అనేక అక్రమాలకు కేంద్ర బిందువుగా ఈ ముఠామేస్త్రి
- ఉద్యోగం నుండి డిస్మిస్ అయ్యి, న్యాయవాదిగా బరితెగింపు..
- ఆర్టిఐ, లీగల్ నోటీస్ అంటూ బ్లాక్ మెయిలింగ్
- జత కలిసిన మరో 'యేర్ర'గుంపు
- ఆవేదనలో నమ్మిన అనుచరులు..



# బెదిరింపులే... అక్రమ "సంపత్తి"

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

**బెదిరింపులే తన అక్రమ సంపాదనకు సాధన 'సంపత్తి" గా సమకూర్చుకుంటూ ఓ ఘనుడు వ్యవహరిస్తున్నాడు. సింగరేణిలో అనైతికంగా జరుగుతున్న అనేక పైరవీలకు కేంద్ర బిందువుగా చలామణి అవుతున్న ఈ ముఠామేస్త్రి తన ప్రయోజనాల కోసం అమాయకులను బలి చేస్తున్నాడు. గతంలో సింగరేణి ఉద్యోగిగా ఉంటూ.. పలు ఆరోపణలు ఎదుర్కొని , పక్క ఆధారాలతో ఏసిబి దాడిలో రెండుసార్లు పట్టుబడిన తన వక్రబుద్ధిని మాత్రం మార్చుకోలేదు. 2019లో సర్వీస్ నుండి డిస్మిస్ అయి.. ఓన్లీ బెదిరింపుల డీల్స్ మాత్రమే తన హ్యాబి గా మార్చుకున్న ఈ వక్ర'జీ'వుడు 'కే'టుగాడు 'సంపతు'డు.. తన పాము కుబుసం లాంటి స్వభావంతో అందరినీ బుసలు కొట్టి, భయపెట్టి వసూళ్లకు పాల్పడుతున్నాడు. తన వెంట నడిచిన అమాయకులను అత్యాశకు గురిచేసి కటకటాల వైపు మోక్షం కల్పిస్తున్నాడు. లంచాల నుండి లాయర్ లైసెన్స్ వరకు ఈ వక్ర'జీ'వుడు 'కే'టుగాడి విస్మయం చెందిన ప్రత్యేక కథనం.**

## బెదిరింపుల బెంచ్ మార్క్...

అరాచకపు నేర ప్రవృత్తి కలిగి ఉన్న ఈ ఘనుడు వ్యవస్థను అస్తవ్యస్తాల వైపు నడిపిస్తున్నాడు. అక్రమ సంపాదన కేసులో సింగరేణి ఉద్యోగం నుండి డిస్మిస్ అయి మరింత ముదిరాడు. అప్పటి నుండి అతని బెదిరింపు కెరీర్ కు అడ్డు అదుపు లేకుండా పోయింది. సాధారణ ఉద్యోగుల నుండి సివిల్ సర్వెంట్ స్థాయి అధికారుల వరకు ప్రతి ఒక్కరిని బెదిరిస్తూ.. పైశాచిక సంపాదనకు ఆయువు పోస్తున్నాడు. ఎందరో వ్యాపారస్తులు, కొందరు రాజకీయ నేతలు కూడా ఈ సంపతుని సతాయింపులకు సతమతమైన వారే. మిత్రగణం, బంధుగణం అనే తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరి పట్ల పాము విషాన్ని చిమ్ముతున్నాడు ఈ విష'జీ'వుడు. ప్రమాదభరితమైన పాము బారి నుండి కాపాడుకోవడానికి తలను పగలగొట్టిన చివరిగా తోకను ఆడించి అందరిని భయపెట్టినట్టు.. ఏసీబీ దాడులలో రెండుసార్లు చిక్కి, ఉద్యోగం నుండి నిష్క్రమించబడిన ఈ 'కే'టు వక్ర బుద్ధిని మాత్రం మార్చుకోకుండా బెదిరింపుల బెంచ్ మార్క్ గా ప్రసిద్ధి చెందుతున్నాడు. దీంతో ఆ ఊగిసలాడే తోకను కూడా కత్తిరించాలని ప్రజలు, కార్మికులు సింగరేణి యాజమాన్యాన్ని కోరుకుంటున్నారు.

## ఎన్నో జీవితాలు నాశనమవుతున్నాయి..

ఒక్క విషపు చుక్క బిందెడు నీటిని విషపూరితంగా మార్చినట్టు.. ఈ నీచ బుద్ధి కలిగిన ఓ వ్యక్తి వల్ల ఎన్నో జీవితాలు నాశనం అవుతున్నాయి. ఎంతోమంది అమాయకులను, సాధారణ ఉద్యోగులను అవినీతి సొమ్ము అత్యాశ చూపించి తన పాపంలో పాత్ర ధారులను చేస్తున్నాడు. సాధారణ కార్మికుడు, అధికారిగా జీవితం గడుపుతున్న వాళ్లను సామ, దాన, భేద, దండోపాయాల ప్రయోగాలు చేసి తన అనుచరులుగా మలుచుకుంటున్నాడు. అయితే కొన్ని రోజుల వరకు వీళ్ళు అక్రమ ధనార్జనతో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్న తదుపరి గా జరిగే చర్యలతో పూర్తిగా బలైపోతున్నారు. కటకటాల పాలవడంతోపాటు జీవనోపాధిగా ఉండే ఉద్యోగాన్ని సైతం పోగొట్టుకుంటున్నారు. వీరి కుటుంబీకులు బంధుమిత్రులలో చులకన కావడంతో పాటు , పిల్లలు విద్యాలయాల్లో ఎంతో మానసిక వేదనకు గురవుతున్నారు. అక్రమంగా సంపాదించే ఆ కొద్ది పాటు డబ్బు కోసం జీవితాంతం ఓ బలమైన భారాన్ని మోసుకుంటూ జీవితాన్ని నాశనం చేసుకోవాల్సి వస్తుంది. ఇకనైనా ఇలాంటి వక్ర బుద్ధి కలిగిన వారి పట్ల దూరం ఉండడమే శ్రేయస్కరమని అనుచరులు భావిస్తున్నారు.

## బ్లాక్ మెయిల్ కు బ్రాండ్ అంబాసిడర్..

ఒకప్పుడు సింగరేణిలో ఉద్యోగి. తర్వాత ఏసీబీకి రెండుసార్లు "విజయవంతంగా" పట్టుబడి ఉద్యోగం కోల్పోయాడు. కానీ అదే ఓ మలుపుగా, ఇప్పుడు ఆయన పేరు అడ్వకేట్! డిస్మిస్ అయినా, డిగ్రీలు వదలకుండా, నేరుగా లాయర్ అవతారంలో ఎంట్రీ ఇచ్చి అదే బెదిరింపు రంగంలో లీగల్ మసాలా కలిపి బ్లాక్ మెయిల్ కు బ్రాండ్ అంబాసిడర్ గా నిలుస్తున్నాడు. ఆర్టీఐలు పెట్టి, ప్రతి అధికారి మీదూ చీకటి మెయిల్ లు వేస్తూ, "లీగల్ గా నాశనం చేస్తా" అంటూ బెదిరింపుల రాజధాని నెలకొల్పాడు. అతని లాయర్-గ్యాంగ్ కూడా సింగరేణి కార్యాలయాల్లో తమ లీగల్ సేవలు అందిస్తూ బెదిరింపు లేఖలు అందిస్తున్నారు. ఇదంతా పత్రికల్లో ప్రచురించగానే, "న్యూస్ రాస్తావా..? నోటీసు వస్తుంది!" అంటూ విలేకరులకు, మీడియా సంస్థలకూ లీగల్ బెదిరింపులు పంపించడం ప్రారంభించాడు. 'నియమాలు తనకు సరిపోయేలా వాడుకునే ఆన్యాయవాది' అనే కొత్త నిర్వచనానికి ప్రాణం పోసిన ఈ మహాశయుడు, త్వరలోనే "లీగల్ మాఫియా – 101" అనే కోర్సు కూడా ప్రారంభిస్తాడని ఓ గాసిప్..! ఊపందుకుంది.

# గిరిజన సంస్కృతి సంప్రాదాయాలను కాపాడుకోవడం అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి...)

ప్రకారం ప్రాజెక్టు అధికారికి ఘన స్వాగతం పలికారు. పండుగలో భాగంగా గిరిజన పెద్దలు యువతతో కలిసి కోడిగుడ్డును పూజించి తమ దేవుడి ఎదుట ఉంచి బాణాలతో పగలగొట్టే సంప్రదాయాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గిరిజనులు తమ కార్యాల ప్రారంభానికి ముందు తమ దేవతలకు పూజలు చేస్తారని,. భూమిని దుక్కి దున్నే ముందు భూమి పూజలు చేసి విత్తనాలను దేవుని ముందు ఉంచి పొలాల్లో చల్లడం వారి ఐక్యతకు ప్రతీక" అని అన్నారు. అనంతరం మారుమూల గ్రామమైన గుండాలపాడు గ్రామాన్ని ఆయన సందర్శించారు. గత 35 సంవత్సరాల తరువాత ఆ గ్రామానికి ఐటిడిఏ అధికారి వెళ్లడంతో గ్రామంలోని మహిళలు, యువకులు, పెద్దలు గిరిజన సంప్రదాయ నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామానికి సరైన రహదారి సదుపాయం లేకపోవడం, కరెంటు బోరు మోటర్లు అవసరం కావడం, పోడుపట్టాల లభ్యతలో లోపాలు తదితర సమస్యలను పి ఓ దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యలపై స్పందించిన ఆయన, అవసరమైన మౌలిక సదుపాయాలను అందించేందుకు ఐటిడిఏ తరఫున చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పోడు భూములను సర్వే చేయించి అన్ని పంట భూములకు పట్టాలు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు, యువత, కుల పెద్దలు కలిసి పిఓ రాహుల్ ను ఘనంగా సన్మానించారు. "భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో గిరిజన మ్యూజియం ఏర్పాటు చేసి గిరిజన సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయడం అభినందనీయం" అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, గ్రామస్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.


# అందాల పోటీలను పెట్టి అభివృద్ధిని ఆత్మగౌరవాన్ని అవమానపరిచారు

- ముఖ్యమంత్రితో పాటు మంత్రులు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- అక్షరజ్ఞానం దేవతని అవమానపరిచారు
- క్షమాపణ తో పాటు రాజీనామా చేయాలి
- విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి ధ్వజం



**చుంచుపల్లి , మే15, ప్రజా జ్యోతి :** కోటానుకోట్ల ప్రజల ఆకాంక్షల నెరవేర్చి రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణను సాధించుకొని ప్రజల అభివృద్ధికి సాంస్కృతికి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ రాష్ట్రంలో అధికారులు ఉన్న కాంగ్రెస్ పార్టీ అందాల పోటీలను పెట్టి రాష్ట్ర అభివృద్ధితోపాటు ఆత్మ గౌరవానికి మాయని మచ్చ తెచ్చారని అందాల పోటీల్లో పాల్గొన్న విదేశీ వనిత కాళ్ళను తెలంగాణ ఆడబిడ్డలతో కడిగించటం కాంగ్రెస్ పార్టీ బానిస మనస్తత్వం ప్రదర్శించిందని, ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు పలువురు మంత్రులు స్వచ్ఛందంగా తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పి రాజీనామా చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన ధ్వజమెత్తారు. అందాల పోటీలను పెట్టి తెలంగాణ పరువును గంగలో ముంచారని ఇటలీ దేశస్తురాలు సోనియాగాంధీ ఉండబట్టే ఇలాంటి అందాల పోటీలను కాంగ్రెస్ పార్టీ నిర్వహించడం ముఖ్య ఉద్దేశమని ఆరోపించారు. ప్రజల అభివృద్ధిని గాలికి వదిలేసి అందాల భామల పోటీలను పెట్టి అన్నదాతను విస్మరించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. భద్రాద్రి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధిలో గుండు సున్నా అని ఆరోపించారు. సింగరేణిలో కార్మికుల ఆదాయ పన్ను ఒక్కొక్కరికి 30 లక్షలు వడ్డీ కడతామన్న కాంగ్రెస్ పార్టీ మాట కూడా మరిచిపోయిందని ఎద్దేవా చేశారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చాలని ప్రతి కార్మికులకు ఇస్తానన్న 250 గజాల స్థలాన్ని నేటి వరకు ఇవ్వకుండా కాలయాపన చేయడాన్ని తప్పు పట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సరస్వతి పుష్కరాల పేరిట వెలసిన ఫ్లెక్సీలను చూస్తుంటేనే అక్షరజ్ఞానానీ కీ ఆరాధ్య దైవమైన సాక్షాత్తు సరస్వతి దేవి ఫ్లెక్సీలను మంత్రుల కాళ్ళ కింద పెట్టడం సరస్వతి దేవిని అవమానించినట్లే కదా అని ప్రశ్నించారు. ఈ విషయంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, శ్రీధర్ రెడ్డిలు బె షరతుగా రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, నాయకులు తొగరు రాజశేఖర్, మధు, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

# తేనేటి విందుకు హాజరైన రాకేష్ రెడ్డి



**ఇల్లందు, మే 15, ప్రజాజ్యోతి :** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి గురువారం ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ స్వగృహంలో తేనేటి విందుకు హాజరయ్యారు. అనంతరం దిండిగల రాజేందర్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఇల్లందు మండల యువజన నాయకుడు భూక్యా సురేష్ పుట్టినరోజును పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తోట లలిత శారదా, నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, అజ్మీరా భావు సింగ్ నాయక్, మహమ్మద్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, కడంగంచి వీరస్వామి, నరాపాక వసంతరావు, చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి, నెమలి నిఖిల్, రామ్ లాల్ పాసి, ములుగుండు ఉపేందర్, వైకుంఠం, మూడు ప్రసాద్, పుచ్చకాయలు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సేవా మార్గంలో వైద్యం అందించాలి

- డిఎస్పీ రెహమాన్
- ట్రాఫిక్ బారికేడ్లను ప్రారంభించిన డిఎస్పీ
- 20 బారికేడ్లను అందించిన ఆదిత్య న్యూరో గ్యాస్ట్రో ఆసుపత్రి





**కొత్తగూడెం, మే 15, ప్రజాజ్యోతి :** సేవా మార్గంలో పేదలకు సామాన్య ప్రజలకు వైద్యాన్ని అందించాలని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అన్నారు. గురువారం కొత్తగూడెంలోని ఆదిత్య న్యూరో అండ్ గ్యాస్ట్రో ఆసుపత్రి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ కొత్తగూడెం వారికి 20 బారికేడ్లను అందజేశారు. ఈ బారికేడ్లను డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ప్రారంభించి కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసులకు అందించారు. అనంతరం ఆయన ఆదిత్య న్యూరో అండ్ గ్యాస్ట్రో విభాగాలకు సంబంధించిన ప్రముఖ డాక్టర్లు దేవి రెడ్డి ప్రసూన, డాక్టర్ షిండేలను అభినందించారు. న్యూరో, గ్యాస్ట్రో విభాగాలకు సంబంధించి పూర్తి సమయం ఉండే డాక్టర్లు కొత్తగూడెంలో అందుబాటులో ఉండడం విశేషమని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చుట్టుపక్కల ప్రాంతాలు ఏజెన్సీ ప్రాంతాలు కావున పేదలు ఎక్కువగా ఉంటారు వారందరికీ అందుబాటులో ఉండే విధంగా వైద్యాన్ని అందించాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ , హాస్పిటల్ యాజమాన్యం మారుతి, మణి, సతీష్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**టేకులపల్లి,మే15, ప్రజాజ్యోతి:** రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయిన వ్యక్తి హైదరాబాద్ హాస్పటల్లో చికిత్స పొంతుదూ మృతి చెందిన సంఘన మంగళతండా వద్ద చోటు చేసుకుంది. టేకులపల్లి ఎస్సై రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు గ్రామానికి చెందిన బోడ భద్రం(46) అనే చేపల వ్యాపారి 13(మంగళవారం) తేదీ రాత్రి టేకులపల్లి మండలం చుక్కలబోడ గ్రామంలో ఓ ఫంక్షన్కు వెళ్ళి రాత్రి తిరిగి వస్తున్న క్రమంలో మంగళతండా గ్రామ సమీపాన అకస్మాతుగా గేదెలు ద్విచక్రవాహనానికి అడ్డు రావడంతో అదుపుతప్పి రోడ్డుపై పడి తలకి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే కొత్తగూడెం హాస్పటల్ తరలించారు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ హాస్పటల్కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. మృతుడి భార్య బోడ రాధ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# కేఓసి ఏఐటియుసి

## నూతన ఫిట్ కార్యదర్శిగా బానోత్ బాలాజీ



**టేకులపల్లి, మే15,ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా కేఓసి ఫిట్ కార్యదర్శిగా బానోత్ బాలాజీ,ఫిట్ సహాయ కార్యదర్శిలుగా షేక్ సర్వర్, బి.బాలు కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గుగులోత్ కృష్ణ, దళిత్ సింగ్, షిఫ్ట్ ఇన్చార్జిలుగా జనరల్ షిఫ్ట్ సామల శ్రీనివాస్,' ఎ' రిలే ఇంచార్జ్ మహమ్మద్ సద్దాం హుస్సేన్, బి'' రిలేఇంచార్జి మహమ్మద్ షబ్బీర్,'సి' రిలే ఇన్చార్జి బి అశోక్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ తెలిపారు. గురువారం నూతన కమిటీ సభ్యులు కేఓసి మేనేజర్ పేరాల శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడ్డ కమిటీకి మేనేజర్ పెరాల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి ఎండి.నజీర్ అహ్మద్ మాట్లాడుతూ బాధ్యతలు చేపట్టిన వారందరు భాద్యాతాయుతంగా పని చేయాలని, కార్మికుల సమస్యలను నిత్యం తెలుసుకొని సమస్యల నెరవేర్చే విధంగా అధికారులతో మాట్లాడి కార్మికుల సమస్యలను తిరిగే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉమామహేశ్వరరావు, హాతీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# కమటం లక్ష్మీనారాయణకు ఘన నివాళులు






**ఇల్లందు టౌన్, మే 15, ప్రజాజ్యోతి:** జాతీయ మాల మహానాడు నేత కమటం లక్ష్మీనారాయణ గత కొన్ని రోజుల క్రితం మృతి చెందగా గురువారం మాల మహానాడు ఆధ్వర్యంలో వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మాల మహానాడు నేతలు మాట్లాడుతూ కమటం లక్ష్మీనారాయణ సింగరేణిలో ఉన్నత పదవులు అలంకరించారని, స్నేహశీలి, మృదు స్వభావి అని కొనియాడారు. అంబేద్కర్ భావజాలాలు కలిగిన వ్యక్తులకు లక్ష్మీనారాయణ మృతి తీరనిలోటని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఇల్లందు, డివిజన్ పట్టణ అధ్యక్షులు కాలే పుల్లయ్య, వేమూరి సాల్మన్ రాజ్, కార్యదర్శి అబ్బూరి సునీల్, సీనియర్ నాయకులు పాలమూరు బాలకృష్ణ, పీజే సుందరం, మేడిపల్లి బాబురావు, చిలిమల్ల బాబురావు, బోల్లెద్దుల రవితేజ, పిల్లి బాబురావు, రాకురి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం కల్చరల్ , మే 15(ప్రజాజ్యోతి ):** భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్నార్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్స్ లో ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



**భద్రాచలం, మే 15(ప్రజాజ్యోతి ) :** 2025–26 విద్యాసంవత్సరానికి గాను ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 8 ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాల్లో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ పీవో రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీబీఎస్ఈ సిలబస్లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హ్యూమనిటీస్ కోర్సుల్లో చేరేందుకు పదవతరగతి ఉత్తీర్ణులైన గిరిజన యువతీ, యువకుల నుంచి 16 నుంచి 24వ తేదీవరకు దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. పదవతరగతిలో మార్కుల ఆధారంగా వారికి కౌన్సిలింగ్ ఇచ్చి అడ్మిషన్ ఇవ్వబడుతుందని, కౌన్సిలింగ్ 26న ఉదయం 9 గంటలకు ఈఎంఆర్ఎస్ చర్ల, భద్రాచలంలో సంప్రదించాలని పీవో కోరారు. గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 9 కిలోల ఎండుగంజాయి పట్టివేత



**భద్రాచలం, మే 15(ప్రజాజ్యోతి ):** పట్టణంలోని కూనవరం రోడ్డులో వాహన తనిఖీలు చేస్తుండగా గురువారం ద్విచక్రవాహనంపై గంజాయి తరలిస్తూ పట్టుబడినట్లు ఎక్సైజ్ సీఐ తిరుపతి తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ శానవాజ్ ఖాసీం ఇచ్చిన ఆదేశాల మేరకు వాహన తనిఖీలు చేపట్టగా విజయవాడకు చెందిన పెడసనగంటి ప్రణీత్, షేక్ కాలీషాలు ద్విచక్రవాహనం (స్కూటీ)పై గంజాయి తరలిస్తుండగా పట్టుబడ్డారు. ఒరిస్సాలోని చిత్రకొండ నుంచి 9 కిలోల ఎండుగంజాయిని తీసుకువస్తూ వాహన తనిఖీల్లో పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.5లక్షలు ఉంటుందని, గంజాయితో పాటు నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసునమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో హెడ్కానిస్టేబుల్ కరీం, కానిస్టేబుళ్లు సుధీర్, హనుమంతరావు, విజయ్కుమార్, ఉపేందర్లు పాల్గొన్నారు. ఎవరైనా గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## భద్రాచలం నియోజకవర్గం ఎస్సీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ అవివేకం

- **ఖబర్దార్ అల్లాడి పాల్ రాజ్ : ఆదివాసి సంక్షేమ పరిషత్**



**భద్రాచలం టౌన్, మే 15(ప్రజాజ్యోతి):** భద్రాచలం నియోజకవర్గాన్ని ఎస్సీ నియోజకవర్గంగా మారుస్తూ ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని మాల మహానాడు డిమాండ్ చేయడం పూర్తిగా అవివేకమైన చర్యగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ఖండిస్తుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూప సీతయ్య హెచ్చరించారు. భద్రాచలం నియోజకవర్గం పూర్తిగా 5వ షెడ్యూల్ భూభాగం విస్తరించి ఉన్నదని కనీస పరిజ్ఞానం లేకుండా మాట్లాడడం చిగ్గుమాలిని చర్యగా అభివర్ణిస్తున్నాం. ఏజెన్సీ ప్రాంతంలో 1970 ముందు నుండి నివాసం ఉంటున్నటువంటి అనేక రకాల కులస్తులను ఇక్కడ సర్వ హక్కులు కలిగి ఉన్నటువంటి ఆదివాసులుగా మేము ఏ రోజు వ్యతిరేకించలేదని, ఇలాంటి పనికిమాలిన చిల్లర చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని తెలియజేస్తున్నాం. ఇప్పటికే పాలక ప్రభుత్వాలు ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా షెడ్యూల్ ప్రాంత భూభాగంలో ఉన్నటువంటి ఆదివాసులకు ఉన్న హక్కులను చట్టాలను నిర్లక్ష్యం చేస్తూ అమలుపరచడంలో చవితి ప్రేమ చూపిస్తున్నారు. మా ప్రాంతంలో నివసిస్తున్నటువంటి మీకు కూడా అన్ని రకాలుగా ప్రభుత్వాలు సౌకర్యాలు కల్పిస్తున్నాయి. అయినప్పటికీ కూడా చూస్తూ ఊరుకుంటున్న మా ఈ మంచితనాన్ని చేతకానితనంగా భావించడం సరికాదు. ఏదైతే మీరు చట్టవ్యతిరేకమైనటువంటి డిమాండ్ ను కోరుకుంటున్నారో తక్షణమే ఉపసంహరించుకొని సఖ్యతగా మలుచుకోవాలని విన్నవిస్తున్నాం.

**నూప సీతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆదివాసి సంక్షేమ పరిషత్(ASP)**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**

## ఒద్దిపేట చెక్ డ్యాం నిర్మాణం చర్ల మండల రైతుల ఆకాంక్ష

- **ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాలను విన్నవించుకుంటున్న రైతులు**
- **ఎన్నికల వాగ్దానాలకే పరిమితం అవుతున్న ఒద్దిపేట చెక్ డ్యాం నిర్మాణం**
- **కాంగ్రెస్ కనికరం కోసం ఎదురుచూస్తున్న రైతులు**



**చర్ల, మే15, ప్రజాజ్యోతి:** భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీతారామ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా జిల్లా సస్యశ్యామలంగా మారడానికి అవకాశం ఉంది. కానీ నేటి ప్రభుత్వ విధానాల వలన జిల్లాకు చుక్క నీరు కూడా దక్కే అవకాశం లేకుండా పోతుందని తెలంగాణ రైతు సంఘం ప్రభుత్వంపై మండి పడింది. సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీటి సాధన ఉద్యమంలో రైతులందరూ పాల్గొని సాగునీటి సాధన పోరులో భాగస్వాములు కావాలని తెలంగాణ రైతు సంఘం పిలుపునిచ్చింది. గురువారం చర్ల మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2003 నుండి దుమ్ముగూడెం ప్రాజెక్టు కోసం దశలవారీగా ఆందోళనలు జరిగాయని గుర్తు చేశారు. 2007 కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అశ్వాపురం మండలం కమ్మరగూడెంలో రాజీవ్ సాగర్, కుకునూరు మండలం రుద్రంకోట వద్ద ఇందిరా సాగర్ పేర్లతో నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపనలు చేశారని, పైపులైన్ పనులు కొంతవరకు జరిగి మధ్యలోనే ఆగిపోయిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2016 లో రోళ్లపాడు వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ శంకుస్థాపన చేశారని కానీ అప్పుడు కూడా ప్రాజెక్టు పనులు ముందుకు సాగలేదని అన్నారు. 2018లో ప్రభుత్వం పునర్ పరిశీలన చేసి రాజీవ్ సాగర్ ఇందిరా సాగర్లను కలుపుతూ ఎత్తిపోతల పథకంగా మార్చి 19900కోట్ల అంచనా వ్యాయామంతో అశ్వాపురం మండలం కమ్మరిగూడెం వద్ద నిర్మాణం చేపట్టారని, ప్రధాన కాలువ కూడా తవ్వడం జరిగిందని అన్నారు. కానీ 320 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యంతో సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పూర్తి చేస్తేనే సీతమ్మ సాగర్ కాలువకి నీరు చేరుతుందని, సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పనులు పూర్తి కాలేదు కాని ప్రాజెక్టు పూర్తయినట్లుగా నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవాలు చేశారని ఎద్దేవా చేశారు. ప్రధాన కాలువను ఏన్కూరులోని సాగర్ కాలువ వద్ద కలిపారని, దీనివలన ప్రాజెక్టు పూర్తయితే నీరు మొత్తం ఏన్కూరు సాగర్ కాలువ నుండి సత్తుపల్లి మీదుగా ఆంధ్ర ప్రాంతంకు వెళ్తాయని అన్నారు. మన జిల్లాలో ఒక ఎకరానికి కూడా నీరు రాదని మన జిల్లాలో నీరు రావాలంటే డిస్ట్రిబ్యూటర్ కాలువలు తవ్వటానికి ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదని, డిస్ట్రిబ్యూటర్ కాలువలు తవ్వకుండా మన జిల్లాలో వ్యవసాయానికి నీరు వచ్చే అవకాశం లేదని తెలిపారు. ప్రాజెక్టుకి భూములు ఇచ్చింది మనం, నష్టపోయింది మనం, మన భూముల గుండా నీరు ప్రవహిస్తున్నా కాని ఉపయోగించుకోలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చాలా అన్యాయం అని ప్రభుత్వం చేసే ఈ అన్యాయాన్ని తిప్పికొట్టి మన గ్రామాలకు సాగునీరు వచ్చేంతవరకు జరుగుతున్న పోరులో రైతులు భాగస్వాములు కావాలన్నారు. అదేవిధంగా చర్ల మండలంలోని ఒద్దిపేట చెక్ డ్యాం నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1999 – 2004 మధ్య కాలంలోనూ అలాగే 2014 –18 మధ్యకాలంలో సిపిఎం పార్టీ నుండి భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన స్వర్గీయ సున్నం రాజయ్య ఒద్దిపేట చెక్ డ్యాం నిర్మాణం చర్ల మండల రైతుల ఆకాంక్ష అని, చెక్ డ్యాం నిర్మాణం జరిగితే వేల ఎకరాల సాగు భూమికి నీరందుతుందని దానివలన రైతుల కళ్ళలో ఆనందం, జీవితంలో వెలుగు నింపవచ్చని పలుమార్లు అసెంబ్లీలో తన గళం వినిపించడం జరిగిందని తెలిపారు సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే దుమ్ముగూడెం నుండి సుబ్బంపేట వరకు వాటర్ స్టోరేజ్ ఉంటుందని చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టును అనుసంధానం చేసి వద్దిపేట చెక్ డ్యాం నిర్మాణం చేపడితే చర్ల మండలంలో సుమారుగా 30 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఒద్దిపేట చెక్ డ్యాం నిర్మాణం రైతుల కళ అని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో వాగ్దానాలకే పరిమితం అవుతుంది గాని చెక్ డ్యాం నిర్మాణం మాత్రం చేపట్టడం లేదని చర్ల మండలంలో చెక్ డ్యాం నిర్మాణమే ప్రధాన అజెండాగా నమ్మబలుకుతూ రైతులను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడమే తప్ప రైతులకు చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని చర్ల మండలంలోని ఒద్దిపేట చెక్ డ్యాం నిర్మాణం చేపట్టి రైతులకు మేలు చేయాలని రైతుల ఆవేదన అర్థం చేసుకోవాలని తెలంగాణ రైతు సంఘం చర్ల మండల కమిటీ కోరింది. చెక్ డ్యాం నిర్మాణం చేపట్టకపోతే తెలంగాణ రైతు సంఘం చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో రైతులను కూడ గట్టుకొని దశలవారీగా ఆందోళనా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం చర్ల మండల కమిటీ అధ్యక్షులు సోంది నారాయణ, సెక్రెటరీ మచ్చా రామారావు, సభ్యులు శ్యామల వెంకటేశ్వర్లు, మల్లారపు నరసయ్య, శ్యామల కాంతయ్య, విస్సంపల్లి రమేష్ పాల్గొన్నారు.

## బెదిరించి నగదు లాక్కొని వెళ్లిన ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

- **విలేఖరుల సమావేశంలో సీఐ సతీష్ వెల్లడి**



**కొత్తగూడెం కలెక్టరేట్, మే 15 ప్రజాజ్యోతి :** ఇద్దరు వ్యక్తులను బెదిరించి నగదు, మొబైల్, ను బలవంతంగా లాక్కొని వెళ్లిన శేఖరం బంజార ప్రాంతానికి చెందిన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించి నట్లు స్థానిక డిఎస్పి సతీష్ తెలిపారు. గురువారం తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 12 తేదీ రాత్రి సుమారు పది గంటల సమయంలో పాల్వంచ పట్టణ పరిధిలోని కరకవాగు నుంచి సోనియా నగర్ పోయే దారిలో పాల్వంచకి చెందిన తిరుమల రాజు, అతని బావ మంగయ్య ఇద్దరూ కలిసి మోటార్ సైకిల్ పై వెళుతుండగా మార్గ మధ్యలో శేఖరం బంజర ఊరి చివరన రైల్వే ట్రాక్ పక్కనే గల రోడ్డు పై గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు ఆటోని దారికి అడ్డంగా నిలిపి, మోటార్ సైకిల్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపి, వారిని కొట్టి, వారి వద్ద నుంచి ఒక సెల్ ఫోన్, ఐదు వేల రూపాయల నగదు బలవంతంగా లాక్కొని అక్కడి నుంచి పారిపోయారని, తిరుమల రాజు అనే వ్యక్తి 13 న స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ఘటనా స్థలాన్ని పరిశీలించి, ఫిర్యాది ఇచ్చిన ఆధారాల ప్రకారంగా ఆటో నెంబర్, ఆటో వెనుక సోగ్గాడు అని వ్రాసి ఉంటుందని తెలుపగా దాని ప్రకారం దర్యాప్తు చేస్తుండగా, గురువారం మధ్యాహ్నం నేరానికి పాల్పడి నటువంటి వ్యక్తుల గురించి నమ్మదగిన సమాచారం రాగా, ఇట్టి వ్యక్తులను పాల్వంచ నవభారత్ ఏరియా నందు పట్టుకొని విచారించగా శేఖరం బంజార ప్రాంతానికి చెందిన బానోతు కిషోర్, బానోతు కుమార్, భూక్యా పవన్ అనే వ్యక్తులు నేరానికి పాల్పడినట్టు అంగీకరించారని తెలిపారు. అనంతరం ఆ వ్యక్తుల వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన ఆటో, ఫిర్యాదు వద్ద బలవంతంగా లాక్కున్న సంసుంగ్ స్మార్ట్ మొబైల్, వీరు ఖర్చుపెట్టగా మిగిలిన 1500/– నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టు లో హాజరు పరచటం జరుగుతుందని వివరించారు.

## బైకు అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

- **క్షతగాత్రులను తన కారులో తీసుకెళ్లి మానవత్వం చాటుకున్న టేకులపల్లి విద్యుత్ ఏఈ దేవ**




**టేకులపల్లి, మే15, ప్రజా జ్యోతి:** బైక్ అదుపుతప్పి ఇద్ద రికి తీవ్ర గాయాలు కాగా వారిని టేకులపల్లి విద్యుత్ ఏఈ తన సొంత కారులో ఆసుపత్రికి తీసుకెళ్లి చేర్పించిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఖమ్మం జిల్లా రఘునాథ పాలెం కు చెందిన వెంకటేశ్వర్లు ఆయన కుమారుడు రమే ష్ ఇద్దరూ గురువారం బైకుపై మణుగూరులో శుభకార్యా నికి వెల్లి తిరిగి వస్తున్నారు. టేకులపల్లి మండలం 9 మైలు తండ పంచాయతీ సాయన్న పేట దాటిన తర్వాత మూల మలుపు వద్ద బైక్ అదుపుతప్పడంతో ఇద్దరు కిందపడి తీవ్రగాయాల పాలయ్యారు. అదే సమయంలో టేకులపల్లి వైపు వస్తున్న టేకులపల్లి విద్యుత్ శాఖ ఏఈ దేవ గాయాల పాలైన వారిని చూసి చలించి క్షతగాత్రులను వెంటనే తన కారులో ఎక్కించుకొని ఇల్లందు ప్రభుత్వాసుపత్రికి తీసుకె ళ్లి చేర్పించి మానవత్వం చాటుకున్నారు. మెరుగైన వైద్యం కోసం వారిని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఖమ్మం తరలించారు.